సంపుటి-8, సంచిక-1-2 జనవరి 16-31, 2018 పేజీలు 24 వెల: 25/-








# బెంగళూరులో బొమ్మలాట

## ఆకర్షించిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

ప్రతి యేటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ధాతు ఇంటర్నేషనల్ పప్పెట్ ఫెస్టివల్ ఈసారి బెంగళూరులో కనుల పండుగగా జరిగింది. జనవరి 4 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ కళా ప్రతిభను చాటుకున్నారు. ఇది నాలుగో అంతర్జాతీయ పప్పెట్ ఫెస్టివల్ అని తెలంగాణా రాష్ట్రం నుంచి సమన్వయకర్తగా వ్యవహరించిన పద్మిని రంగరాజన్ తెలిపారు. తెలంగాణా నుంచి హైదరాబాద్ ఆక్స్‌ఫర్డ్ స్కూలుకు చెందిన విద్యార్థులు ఎనిమిది మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కేవలం రెండు వారాల్లో స్వాతి థియేటర్ వారు నిర్వహించిన శిక్షణా శిబిరంలో పాల్గొని బొమ్మలాటలు నేర్చుకుని అంతర్జాతీయ ఉత్సవంలో అద్భుతంగా ప్రదర్శించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న మహిత్, దయాకర్, అంకిత్, శ్రీలేఖ, మనీష్, సూర్యతేజ్, వైష్ణవాంత్, ఆదిత్ తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ వేదకుమార్ మాట్లాడుతూ ప్రాచీన కళ అయిన తోలు, చెక్క బొమ్మలాట కళను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కళను రానున్న తరాలకు అందించాలని స్వాతి థియేటర్ పద్మిని రంగరాజన్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని అభినందించారు.

